ADMISSION GUIDANCE
MBBS in INDIA& ABROAD
NEET QUALIFIED OR NOT QUALIFIED
ED PLUS EDUCATIONAL INDIA PVT LTD
9177734565

MBBS in ABROAD
Kyrgyzstan,Philippines
Central America,Ukraine
WHO/MCI Listed.
English Medium
Own hostel & Mess in campus
Indian food and Separate hostel for boys Girls.
13 లక్షలలో మెడిసిన్ పూర్తి
24x7 మా కోఆర్డినేటర్ పర్యవేక్షణ
తెలుగు రాష్ట్రాలలో యూనివర్సిటీలతో డైరెక్ట్ అఫిలియేషన్ ఉన్న ఏకైక సంస్థ
FEE STARTS FROM 2.6 LAKHS PER YEAR
Shine Medico Consultancy Pvt Ltd
88852 60007
9346934609

Admission Guidance
Jamaica / Philippines / Armenia / China / Abroad
MBBS / BDS
Contact
WAY(2) Overseas Education
Jamaica / Philippines
94941 11144

MBBS in PHILIPPINES
WHO/MCI Listed.
Separate girls hostel
South Indian food.
On campus accommodation
Pre-Medicine in India
Low Fee Package
ST.PAUL'S UNIVERSITY PHILIPPINES
University V.P/Dean/Professors are available to Contact in AP&TS from 9th july to 15th july
Ph: 9963891313
NEET క్వాలిఫై కాని విద్యార్థులకు గొప్ప అవకాశం
1YEAR IN INDIA
4 1/2 YEARS IN PHILIPPINES
www.poes.in
8712123575
9963891313

TOP MEDICAL EDUCATION CONSULTANTS IN TS /A.P
MBBS
• CHINA • UKRAINE • KAZAKH
• KYRGYZSTAN • RUSSIA • PHILIPPINES
• BELARUS • GEORGIA • NEPAL
• తెలుగు రాష్ట్రాల నుండి ఇప్పటి వరకు అత్యధిక సంఖ్యలో మధ్యతరగతి కుటుంబాలలో పుట్టిన విద్యార్థులు డాక్టర్లు కావడానికి దోహదపడిన అతిపెద్ద సంస్థ.
• ప్రతి సంవత్సరం కొన్ని వందల మంది విద్యార్థులు మోసపూరిత కొంత మంది కన్సల్టెంట్స్ వద్ద అడ్మిషన్ తీసుకొని నష్టపోతున్నారు. తస్మాత్ జాగ్రత్త.
• కన్సల్టెంట్స్ వద్ద అడ్మిషన్ తీసుకోనే ముందు వారి ద్వారా పంపబడిన కనీసం 75 నుండి 100 మంది MCI పాసయిన మరియు ప్రస్తుతం విదేశాలలో MBBS చదువుతున్న 150 నుండి 200 మంది విద్యార్థుల పూర్తి వివరాలు తప్పక తీసుకొని మాట్లాడి మీకు పూర్తి నమ్మకం కలిగితేనే జాయిన్ అవ్వండి. కొంత మంది కన్సల్టెంట్స్ చెప్పే మాయ మాటలను ఎప్పటికీ నమ్మకండి.
• ఈ సంవత్సరం నుండి ఫిలిప్పీన్స్‌లో 1 yr Pre Med (BS/MD) రద్దు చేయడమైనది. ఇక నుండి 2 yr Pre Med + NMAT PASS + 4yrs MBBS+1yr INTERNSHIP IN INDIA = Total 7 to 71/2 yrs. ఇదివిషయమై Philippines Embassy, DELHI వెబ్‌సైట్ ఒపెన్ చూసి చూడండి.
• NEETలో పాస్ కాని వారు విదేశాలలో PREMED మరియు MBBS చదవడానికి అనర్హులు.
APEX CONSULTANTS
203, Apts., St,. No.15, Himayathnagar, Hyderabad.29.
9542895450
9603487805
9391347248
9640872456

MBBS @ ఫీజు రూ॥ 1.46 లక్షలు సెమిస్టర్
CHINA | BELARUS (Europe) | MALAYSIA
Why Choose Medico Abroad ?
12 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఫీజు
US,యూరప్‌లో కెరీర్
American Observerships
ఇండియన్ టీచర్లతో FMGE, USMLE క్యాంపస్ కోచింగ్!
చైనాలో రూ. 9 - 12 లక్షల పాకేజీతో MCI గుర్తింపు గల యూనివర్శిటీలు
16 సం॥ల అనుభవం..నమ్మకానికి చిరునామా!
మెడికో అబ్రాడ్
www.medicoabroad.in ISO 9001:2015
9959114545
9391015407

చైనాలో MBBS అడ్మిషన్స్
(Government Universities Only)
17 లక్షల్లో 5 సం॥ MBBS Course
(Including Tuition Fee+Hostel+Food+VISA+One Way Flight Ticket)
Note: విదేశాలలో MBBS చేయాలంటే NEET క్వాలిఫై తప్పనిసరి
www.mciindia.org
గమనిక: MCI సిలబస్‌ను ఫాలో అవుతున్న దేశం చైనా, చైనాలో చేసిన House Surgeon మాత్రమే MCI ఆమోదిస్తుంది.
www.mohfw.gov.in
NEET క్వాలిఫై అవసరంలేదు అని చెప్పేవారి మాటలు విని మోసపోకండి.
చైనాలో స్థిరపడ్డ మా డైరెక్టర్ N.S. RAO పర్యవేక్షణలో క్యాంపస్‌లోనే గత 13 సం॥ నుండి ఆంధ్రామెస్ మరియు MCI కోచింగ్ కలిగిన ఏకైక సంస్థ
PADMAVATHI EDUCATIONAL CONSULTANCY
Ameerpet, Hyderabad.
Ph: 9849862396, 8885501313

TRINITY SCHOOL OF MEDICINE
St.Vincent & USA
Surgery | Anatomical Pathology | Internal Medicine | Psychiatry | OB/GYN
Apoorva Jayarangan
"YES, YOU CAN GET A RESIDENCY." AND MORE REASONS TO CONSIDER TRINITY
Fully Accredited CAAM-HP College
Proven / Consistent USMLE Passing Rate 93%+
Grand Round Clinical Rotations in World Renowned "JOHN HOPKINS UNIVERSITY HOSPITAL" & Many more
Excellent Record in Residency Matching at 90%+
Scholarships worth USD 1.5 M for 30 Qualifying Students
Easy Tuition Fee payment (Semester wise option)
MY MBBS ABROAD Educational Services
Shaping Successful Careers!
91608 63377
70363 73839
www.mymbbsabroad.com

ADMISSION GUIDANCE - 2018
Recognized by MCI. WHO. UNESCO. USA. UK. ECFMG
Direct Admission in Government Universities of
RUSSIA • AMERICA • UKRAINE • KYRGYZSTAN
MBBS 2 LACS FEES PER YEAR
TAKE ADMISSION THROUGH AUTHORISED GOVERNMENT CHANNEL ONLY
Summer Internship In Top Hospitals Of India & Abroad
Direct Admission For NEET Qualified
MCI Coaching Available
Indian Mess Available
Scholarship Seats Available
9000 PASS OUT DOCTORS SUCCESSFULLY WORKING IN INDIA / ABROAD
rus education
HYDERABAD
Flat No- 302, 3rd Floor, Sanatana Eternal, Opp. Tanishq Show Room, Himayath Nagar, Hyderabad
7893230530/7893230870
www.ruseducation.in Toll Free : 18008333338

చదువు
ఈనాడు హైదరాబాద్ 10
సోమవారం జులై 9, 2018 ■ e-mail: edc@eenadu.in

తెలుగు రాష్ట్రాల నుంచి ఎంబీబీఎస్ చదవడం కోసం విదేశాలకు వెళుతున్న వారి సంఖ్య గత కొన్నేళ్లుగా పెరుగుతోంది. ఈ క్రమంలో అనేక కొత్త దేశాల్లోని కళాశాలలూ, విశ్వవిద్యాలయాలూ తెరమీదకు వచ్చి ఆకర్షిస్తున్నాయి. ఈ ఏడాది నుంచీ నీట్‌లో అర్హత పొందకుండా విదేశాల్లో ఎంబీబీఎస్‌లో చేరే వీలు లేదు. డొనేషన్లు కట్టాల్సిన అవసరం లేకుండా తక్కువ ఫీజుతోనే కలల కోర్సులో చేరే అవకాశమిస్తున్న విదేశీ వైద్యవిద్యపై విద్యార్థులూ, తల్లిదండ్రులూ అవగాహనతో ముందడుగు వేయాల్సిన అవసరముంది!

ఎల్లలు దాటి.. ఎంబీబీఎస్ సీటు!

MBBS in AMERICAS
WASHINGTON UNIVERSITY OF BARBADOS SCHOOL OF MEDICINE
100% USMLE Integrated program
USMLE qualified faculty
World's Second safest Country
Best opportunity to Study PG in USA
In Campus hostel & Indian food
Fee only 29 Lakhs
CAREER PLUS ABROAD EDU SERVICES INDIA PVT LTD
9032955688,9032955699

ఏ దేశంలో ఎంత ఖర్చు?

దేశం	ట్యూషన్ ఫీజు డాలర్లలో (ఏడాదికి)	రూ.లక్షల్లో
కరేబియన్ దేశాలు	10,000- 16,000	7.5- 11
కిర్గిస్థాన్	3500-4500	2.5- 3
చైనా	4500- 6000	2.5- 4
ఉక్రెయిన్	3500- 4500	2.5- 3
రష్యా	5500- 7000	3.75- 4.75
ఫిలిప్పీన్స్	5000- 7000	3.5- 5
జార్జియా	4000- 6000	2.6- 4
కజకిస్థాన్	3500- 5000	2.5- 3.5

మనదేశంలో కానీ, రాష్ట్రాల్లో కానీ పరిమితంగానే మెడికల్ సీట్లు ఉన్న నేపథ్యంలో విదేశీ వైద్యవిద్య ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. రష్యా, ఉక్రెయిన్, కిర్గిస్థాన్, బెలారస్, జార్జియా, కజకిస్థాన్ వంటి కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌కూ, చైనా, ఫిలిప్పీన్స్, మారిషస్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి ఆసియా దేశాలకూ, బార్బొడస్, జమైకా, గయానా, బిల్లిజ్ వంటి కరేబియన్ ద్వీప దేశాలకూ తెలుగు విద్యార్థులు తమ మెడిసిన్ కలలను సాకారం చేసుకునేందుకు వెళుతున్నారు.

కిర్గిస్థాన్‌లో 16 ఏళ్ళుగా ఒకే కాలేజ్
MBBS @ ISM IUK
GEORGIA - N&C AMERICA
5 ఏళ్ళ కోర్సు: సెమ్ ఫీ రూ.1.3 లక్ష
డా॥వినీత్ గుప్తా, డా॥భాను ప్రకాష్ సారథ్యంలో MCI శిక్షణ-80% రిజల్ట్!
ISM FOCAL POINT PVT. LTD.
Ph: 9394641010, 9246357570

కరేబియన్ దీవులు

బిలిజ్, బార్బొడస్, గయానా, జమైకా వంటి చిన్నదేశాల్లో ఉన్న మెడికల్ వర్సిటీలు ఈ ఏడాది విస్తృత ప్రచారంతో విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. తక్కువ జనాభాగల ఈ దీప దేశాలన్నీ ఆంగ్లంలో బోధన అందిస్తున్నాయి. కొన్ని కళాశాలలు నీట్ లేకుండా చేరొచ్చనే ప్రకటనలు ఇస్తున్నాయి. అయితే ఎంసీఐ ఈ ఏడాది విదేశాలకు వెళుతున్న విద్యార్థులకు కచ్చితంగా నీట్‌లో అర్హత తప్పనిసరి అంటోంది. కోర్సు వ్యవధి ఐదేళ్లు.

సవాళ్లు: ❍ ఈ విశ్వవిద్యాలయాలు క్లినికల్ రొటేషన్ కోసం ఇతర దేశాలతో ఒడంబడిక చేసుకున్నాయి. మూడో ఏడాది తరువాత క్లినికల్ రొటేషన్ కోసం ఇతర దేశాలకు వెళ్లడం తప్పనిసరి. ❍ వేసవిలో ఉష్ణోగ్రత చాలా ఎక్కువ. ఈదురు గాలులతో భారీ తుపాన్లు ఇక్కడ సర్వసాధారణం.

ముఖ్య విశ్వవిద్యాలయాలు: ఎవ్‌లాన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్, బ్రిడ్జ్‌టౌన్ ఇంటర్నేషనల్ వర్సిటీ, కొలంబస్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్, వాషింగ్టన్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ అండ్ సైన్స్.

కిర్గిస్థాన్

తెలుగు విద్యార్థులను ఆకర్షిస్తున్న మరో దేశమిది. ఇక్కడ కోర్సు వ్యవధి 5 సంవత్సరాలు, కొన్నిటిలో ఆరు సంవత్సరాలు ఉంటుంది. ఆంగ్ల మాధ్యమంలో ఎంబీబీఎస్ చదివేందుకు మనదేశం నుంచి ఇక్కడకు విద్యార్థులు వెళ్లడం 2003 నుంచి ప్రారంభమైంది. కొన్ని వర్సిటీలు బోధనను భారతీయ బోధనా సిబ్బందితోనే అందిస్తున్నాయి. ఎఫ్‌ఎంజీఈ (స్క్రీనింగ్ టెస్ట్) కోసం ఇక్కడ కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారు.

సవాళ్లు: ❍ కొన్ని యూనివర్సిటీల్లో 90% రష్యన్ భాషలో బోధన జరుగుతోంది. ❍ మరికొన్ని కళాశాలల గురించి మనదేశ ఎంబసీ అధికారిక వెబ్‌సైట్‌లో సమాచారం ఉంటుంది. దాన్ని పరిశీలించి, నిర్ణయం తీసుకోవచ్చు.

ముఖ్య విశ్వవిద్యాలయాలు: ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ మెడిసిన్-యూనివర్సిటీ ఆఫ్ కిర్గిస్థాన్, కిర్గిస్థాన్ స్టేట్ మెడికల్ అకాడమీ, ఓష్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ.

చైనా

2003–2007 వరకు వందల సంఖ్యలో ఉన్న ఇక్కడి మెడికల్ కళాశాలలు మన విద్యార్థులను ఆకర్షించాయి. తరువాత కొన్ని కళాశాలల్లో సౌకర్యాలు, వసతులు, నాణ్యత ప్రమాణాలు అంతగా లేక కళాశాలల, సీట్ల సంఖ్యను ఎంసీఐ కుదించింది.ఇప్పుడిప్పుడే చైనాలో భారతీయ విజిటింగ్ ప్రొఫెసర్లను అంగీకరించడంతో కొన్ని కళాశాలల్లో మన విద్యార్థుల ప్రమాణాలు పెరిగాయి.

సవాళ్లు: ❍ అనేక విశ్వవిద్యాలయాల్లో చైనా భాషను ఒక పాఠ్యాంశంగా నేర్చుకోవాల్సి ఉంటుంది. కొన్ని వైద్య కళాశాలల్లో ఆంగ్లం నామమాత్రం; బోధనంతా చైనా భాషలో ఉంటుంది. వైనీస్, ఇంగ్లిష్ రెండు భాషల్లో బోధిస్తున్న అనేక కళాశాలలు ఎంసీఐ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. ❍ చైనా ఉత్తర ప్రాంతంలో శీతాకాలం చలి ఎక్కువ.

ముఖ్య విశ్వవిద్యాలయాలు: జింఝౌ మెడికల్ వర్సిటీ, చైనా మెడికల్ వర్సిటీ, నాన్జింగ్ మెడికల్ వర్సిటీ, సుచౌ మెడికల్ వర్సిటీ, లియోనింగ్ మెడికల్ వర్సిటీ, గాంగ్జీ మెడికల్ వర్సిటీ, ఊహాన్ మెడికల్ యూనివర్సిటీ.

ఉక్రెయిన్

వందేళ్ల పైబడిన అనేక వైద్యకళాశాలలకు పుట్టినిల్లు ఉక్రెయిన్. ఇక్కడ వైద్యవిద్య ఆరేళ్లుంటుంది. మొదటి మూడేళ్ల కాలం బోధన పూర్తి ఇంగ్లిష్‌లో ఉండగా, చివరి మూడేళ్లలో కొంత స్థానిక రష్యా భాషను తప్పనిసరిగా బోధిస్తారు. రెండేళ్ల క్రితం యుద్ధ పరిణామాల వల్ల విద్యార్థుల చేరిక కాస్త మందగించింది. ఈ ఏడాది నుంచి తిరిగి అడ్మిషన్లను తీసుకుంటున్నారు.

సవాళ్లు: ❍ చాలా వైద్య విశ్వవిద్యాలయాల్లో ప్రాక్టికల్స్ ప్రారంభమైన నాలుగో ఏడాది నుంచి ఆంగ్ల బోధన తగ్గించి, రష్యన్‌లో బోధిస్తారు. ❍ రెండు, మూడు నెలల పాటు మంచుతో సాధారణ జీవితం కష్టమవటం. ఆ సమయంలో వర్సిటీలు సెలవులు ప్రకటిస్తాయి.

ముఖ్య విశ్వవిద్యాలయాలు: రుప్రోజీ స్టేట్ మెడికల్ వర్సిటీ, ఒడిశా నేషనల్ మెడికల్ వర్సిటీ, కీవ్ మెడికల్ వర్సిటీ ఆఫ్ యూఏఎఫ్ఎం, ఇవానో ఫ్రాంక్ విక్ మెడికల్ వర్సిటీ, డోనెట్స్క్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ.

రష్యా

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వైద్యవిద్యకు రష్యా వర్సిటీలు చిరునామాగా నిలిచాయి. స్క్రీనింగ్ టెస్ట్ నిబంధనలు అమలైన తరువాత విద్యార్థుల చేరిక శాతం తగ్గింది! మరోవైపు ఇక్కడి విశ్వవిద్యాలయాలు ఆంగ్లబోధన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపనందున ఇతర దేశాలు ముందు వరుసలో నిలిచాయి. అయినా రష్యాకు వెళుతున్నవారి సంఖ్య గణనీయంగానే ఉంది. కోర్సు కాలం- ఆరేళ్లు.

సవాళ్లు: ❍ శీతాకాలంలో చలి అత్యధికం. ❍ కొన్ని విశ్వవిద్యాలయాల్లో అమ్మాయిలకు ప్రత్యేక హాస్టళ్లు ఉండవు.

ముఖ్య విశ్వవిద్యాలయాలు: సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ, స్మోలెన్స్క్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ, రోస్తోవ్ మెడికల్ యూనివర్సిటీ, మాస్కో స్టేట్ మెడికల్ యూనివర్సిటీ ఆఫ్ మెడిసిన్ అండ్ డెంటిస్ట్రీ, నార్త్ వెస్టర్న్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ.

MBBS in CENTRAL AMERICA
COLUMBUS CENTRAL UNIVERSITY SCHOOL OF MEDICINE (BELIZE)
The best central american medical education
4 Years Course USMLE based teaching
Basic science 2years, Clinical rotations 2years (USA, UK, Belize, India, Nepal)
ECFMG,Canada Medical Council,WHO,MCI Listed
USMLE Coaching by Kaplan University(USA) from 1st yr.
Indian food and Separate hostel for boys Girls.
91000 49400

MBBS
IN CHINA, PHILIPPINES, KYRGYSTAN
16 లక్షల్లో మెడిసిన్ పూర్తి
MCI & WHO Recognized
MCI కోచింగ్ సెంటర్ కల్గిన ఏకైక సంస్థ
DOCTOR ABROAD
:9246115535
www.doctorabroad.co.in

ఫిలిప్పీన్స్

వైద్యవిద్య కోసం ఫిలిప్పీన్స్‌కు వెళ్లడం ఆరేళ్ల క్రితం నుంచి ప్రారంభమైంది. ఇక్కడ కళాశాలలన్నీ క్రిస్టియన్ మిషినరీలు ఏర్పాటు చేయడంతో ఆంగ్లభాషలో బోధన ఉంటుంది. వాతావరణం కూడా మన విద్యార్థులకు అనుకూలం. ఈ దేశంలో ఇంగ్లిష్ మాట్లాడే ప్రజల సంఖ్య ఎక్కువ. విద్యార్థి నేరుగా బీఎస్‌లో చేరుతున్నందున అక్కడ ఒక ఏడాది తరువాత ఎన్ మ్యాట్ పరీక్ష (ఫిలిప్పీన్స్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అర్హత పరీక్ష) ఉత్తీర్ణత సాధించాకే అక్కడ వైద్యవిద్యలో చేరాల్సి ఉంటుంది. దీనిపై అవగాహన పెంచుకోవటం అవసరం.

సవాళ్లు: ❍ ఇక్కడ బీఎస్ ప్రోగ్రామ్ మొదటి సంవత్సరం ఉండటంతో ఈ ఏడాది నీట్ అర్హత పొందినవారు ఒకవేళ అక్కడి కళాశాలల్లో చేరినా ఎంసీఐ ఆ విద్యార్థికి అర్హత పత్రం ఇవ్వదు. ❍ ఈ ఏడాది చేరిన విద్యార్థి వచ్చే ఏడాది నీట్‌లో అర్హత సాధించి, తిరిగి ఫిలిప్పీన్స్ వెళ్లాల్సి ఉంటుంది.

ముఖ్య విశ్వవిద్యాలయాలు: మనిలా సెంట్రల్ వర్సిటీ, శిబు డాక్టర్స్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మెడిసిన్, దవావో మెడికల్ స్కూల్ ఫౌండేషన్, ఎమిలో అగియినాల్డో కాలేజ్, యూనివర్సిటీ ఆఫ్ పెర్పెచ్యువల్ హెల్ప్.

జార్జియా, కజకిస్థాన్

బీఎస్ ప్రోగ్రామ్‌తో కలిపి ఐదున్నర సంవత్సరాల కోర్సుంటుంది. ఇక్కడ వైద్య విశ్వవిద్యాలయాలు చిన్నవైనా అత్యాధునిక పరికరాలతో నడుస్తున్నాయి. స్థానిక భాషలు వేరైనా 90% క్రిస్టియన్ జనాభా ఉండటంతో బోధనలోనూ ఆంగ్ల ఒరవడి కనిపిస్తుంది. కామన్‌వెల్త్ ఇండిపెండెంట్ దేశాల్లో ధనవంతమైన దేశం- కజకిస్థాన్. ఆస్థానా, అల్మటీ, సెమీ నగరాల్లో ప్రముఖ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి.

సవాళ్లు: ❍ వీసా గ్యారెంటీపై సందేహాలున్నాయి. ఐఎల్‌టీఈఎస్ స్కోరు కావాలని కొన్ని యూనివర్సిటీలు చెబుతాయి. అయితే విద్యార్థి అడ్మిషన్ రద్దయ్యే అవకాశం ఉండదు. కొంత ఆలస్యం మాత్రం జరగొచ్చు. ❍ కజక్‌లో ఆంగ్లబోధన కొన్ని విద్యాసంస్థల్లోనే అందుబాటులో ఉంది.

జార్జియా ముఖ్య విశ్వవిద్యాలయాలు: యూరోపియన్ యూనివర్సిటీ, జార్జియా అమెరికన్ యూనివర్సిటీ, న్యూవిజన్ యూనివర్సిటీ.

కజకిస్థాన్ ముఖ్య విశ్వవిద్యాలయాలు: కజక్ నేషనల్ మెడికల్ యూనివర్సిటీ, కజక్ రష్యన్ మెడికల్ యూనివర్సిటీ, ఆస్తానా మెడికల్ యూనివర్సిటీ, సెమీ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ.

నీట్ ర్యాంకు ఉంటేనే...

- విదేశాల్లో వైద్యవిద్యను అభ్యసించాలంటే ఇంటర్/ తత్సమాన (10+2) కోర్సు బైపీసీలో 50% మార్కులతో ఉత్తీర్ణులు కావాలి (ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ విద్యార్థులకు 40% ఉత్తీర్ణత సరిపోతుంది).
- ఈ ఏడాది విదేశాలకు వెళ్లి ఎంబీబీఎస్‌లో చేరాలనుకునేవారు ఈ ఏడాది జరిగిన నీట్‌లో అర్హత సాధించివుండాలి నీట్‌లో క్వాలిఫై అయినవారికి మాత్రమే విదేశీ ఎంబీబీఎస్ చదవటానికి భారతీయ వైద్య మండలి (ఎంసీఐ) అర్హత పత్రాన్ని అందిస్తోంది.
- విదేశాల్లో పట్టా పొంది, తిరిగి భారత్‌కు వచ్చిన తరువాత స్క్రీనింగ్ టెస్ట్ రాసి, ఉత్తీర్ణులవ్వాలి. ఆపై ఇక్కడ హౌజ్ సర్జన్సీ పూర్తి చేసి, పర్మనెంట్ పట్టా తీసుకున్నాకే భారత్‌లో ఇచ్చే ఎంబీబీఎస్ పట్టాతో సమానమైన గుర్తింపు లభిస్తుంది.
- బీఎస్ ఉన్న కళాశాలల్లో ఈ ప్రోగ్రామ్ తరువాత అక్కడ మెడిసిన్‌లో చేరతారు. కాబట్టి, ఆ ఏడాది వారు నీట్‌లో అర్హత సాధించాలి.
- ఎంసీఐ తన అధికారిక వెబ్‌సైట్ www.mciindia.org లో ప్రపంచ దేశాల్లో గుర్తించిన వైద్య కళాశాలల జాబితాను పొందుపరిచింది. తాము చేరదల్చిన కళాశాల ఈ జాబితాలో ఉందనే విషయాన్ని విద్యార్థులు నిర్ధారించుకోవటం ముఖ్యం.

నిర్దేశించిన నిబంధనలకు లోబడి ఉన్న యూనివర్సిటీలే కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. పైగా చేరదల్చినవారిని ఆయా విద్యాసంస్థలు తిరస్కరించే పరిస్థితి విదేశాల్లో లేనందున దేన్ని ఎంచుకోవాలన్నది విద్యార్థులకు క్లిష్టమవుతోంది.

ఇంటినీ, ఈ దేశాన్నీ వదిలి 5-6 సంవత్సరాలు వైద్యవిద్యను అభ్యసించడానికి వెళుతున్నారంటే విద్యార్థులు అందుకు మానసికంగానూ సంసిద్ధమవ్వాలి. బోధన మాధ్యమం, ఇతర అంశాలు ఎలా ఉంటాయో సీనియర్ విద్యార్థులతో సంప్రదించి తెలుసుకోవాలి.

ఇక్కడి వాతావరణం, ఆహారం, ఇతర సౌకర్యాలు అక్కడ ఇలాగే ఉండనూ వచ్చు, లేకపోవచ్చు. అందుకే దేశం, దానిలోని వైద్యకళాశాలలను ఎంచుకునేముందు అనుకూల ప్రతికూల అంశాలను తెలుసుకోవాలి. బేరీజు వేసుకుని, తమకు సరిపోయే నిర్ణయం తీసుకోవటం సమంజసం.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఏఐఐఎస్‌హెచ్‌లో టీచింగ్ పోస్టులు

మైసూరులోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ (ఏఐఐఎస్‌హెచ్)లో టీచింగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు. **పోస్టు-ఖాళీలు:** ప్రొఫెసర్- 17, అసోసియేట్ ప్రొఫెసర్- 09, అసిస్టెంట్ ప్రొఫెసర్- 15. **విభాగాలు:** స్పీచ్ సైన్సెస్, ఆడియాలజీ, స్పీచ్/ లాంగ్వేజ్ పాథాలజీ, ఈఎన్‌టీ, క్లినికల్ సైకాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ అకౌస్టిక్స్/ ఎలక్ట్రానిక్స్. **అర్హత:** పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు బోధన, పరిశోధనానుభవం ఉండాలి. **ఎంపిక:** స్కిల్, ట్రేడ్, రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆఫ్‌లైన్ దరఖాస్తు చివరితేది:** 17.08.2018

వెబ్‌సైట్: www.aiishmysore.com

ఫెలోషిప్

కేవీపీవై ఫెలోషిప్ అవార్డు-2018

భారత ప్రభుత్వం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కిషోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన కింద ఫెలోషిప్ అవార్డుల కోసం అర్హుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. **స్ట్రీమ్:** ఎస్ఏ, ఎస్ఎక్స్, ఎస్‌బీ. **అర్హత:** ఎస్ఏ, ఎస్ఎక్స్ స్ట్రీమ్‌లకు పదో తరగతి(మ్యాథ్స్, సైన్స్), ఎస్‌బీ స్ట్రీమ్‌కు ఇంటర్ (సైన్స్) ఉత్తీర్ణులై ఇంటర్, డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కోర్సుల్లో చేరిన అభ్యర్థులు అర్హులు. **ఎంపిక:** ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆధారంగా. **పరీక్ష తేది:** 04.11.2018. **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ:** 11.07.2018 నుంచి 31.08.2018 వరకు.

వెబ్‌సైట్: www.kvpy.iisc.ernet.in

అప్రెంటిస్‌షిప్

షార్‌లో ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీలు

శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం(ఎస్‌డీఎస్‌సీ)- షార్ కింది విభాగాల్లో ట్రేడ్, టెక్నీషియన్, గ్రాడ్యుయేట్, ఒకేషనల్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, కెమికల్, డీజిల్ మెకానిక్ తదితరాలు. **ఖాళీలు:** 435 **అర్హత:** పదోతరగతి, ఐటీఐ, డిప్లొమా, ఒకేషనల్ కోర్సు, బీఈ/ బీటెక్, బీఎల్ఐఎస్సీ ఉత్తీర్ణత. **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేది:** 28.07.2018.

వెబ్‌సైట్: www.shar.gov.in

ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్

తమిళనాడులోని నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో కింది విభాగాల్లో ఎక్స్ ఐటీఐ/ ఆప్షనల్ ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రెయినీ ఖాళీల భర్తీ.

విభాగాలు: ఫిట్టర్, టర్నర్, మెకానిక్, ఎలక్ట్రీషియన్, వైర్‌మెన్, కార్పెంటర్, ప్లంబర్, వెల్డర్, పీఏఎస్‌ఏ, డేటాఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ (హెచ్ఆర్).

ఖాళీలు: 765.

అర్హత: ఐటీఐ, బీకాం, బీఎస్సీ, బీబీఏ ఉత్తీర్ణత.

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ: 16.07.2018 నుంచి 25.07.2018 వరకు.

వెబ్‌సైట్: www.nlcindia.com

రైల్వే ఉద్యోగం కోసం లక్షలో నూతన ప్రభంజనం
RRB ALP, Techn JE,ASM,GG GROUP-D RPF - SI & CONSTABLES
రైల్వే లో అత్యధిక ఉద్యోగాలు కల్పించిన GREATలో చేరండి. అతి తక్కువ రైల్వే ఉద్యోగాన్ని కల్పించండి.
GREAT INSTITUTE SECUNDERABAD
9347314456
040-27504456